# జనగామ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిలా ఉంటా
- ప్రగతి పనులను పరుగులు పెట్టిస్తా
- నియోజకవర్గాన్ని అద్దంలా మారుస్తా
- ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలు.. ప్రజాశీర్వాదం, పెద్దల సహకారంతో జనగామలో ఘనవిజయం సాధిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు
- పల్లా వెంట మాజీ మంత్రి పొన్నాల, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బొడకుంటి, ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు
- క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ



జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణకు మొదటి సెట్ నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా, చిత్రంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బొడకుంటి వెంకటేశ్వర్లు, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

జనగామ, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : 'ప్రజలు నన్ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే స్థానికంగా ఉంటూ ప్రణాళికాబద్ధంగా జనగామ సమగ్రాభివృద్ధి కృషి చేస్తా.. ప్రగతి పనులను పరుగులు పెట్టిస్తా..' అని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బొడకుంటి వెంకటేశ్వర్లు, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, నాయకులు బండ యాదగిరిరెడ్డితో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామలో ఎన్నికల అధికారికి వేర్వేరుగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు వికాస్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో తొలుత ఆయన సోదరి సహా బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లు పల్లా నొదుట వీరతిలకం దిద్ది మంగళహారతులు పట్టగా వేదపండితులు, వివిధ మతపెద్దల ఆశీర్వాదం, సర్వమత ప్రార్థనల అనంతరం ఇంటి ప్రధాన గుమ్మం వద్ద దిష్టితీసి వాహనానికి గజమాల వేశారు. అక్కడి నుంచి గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీగా ముందునడవగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని ఉదయం 11.30 గంటలకు మొదటి సెట్, తర్వాత రెండోసెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పల్లా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో ఇప్పటివరకు చాలా అభివృద్ధి జరిగిందని, ఇంకా జరగాల్సిన పనులు ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ దీవెనలు.. ప్రజాశీర్వాదం, పెద్దల సహకారంతో జనగామలో ఘనవిజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాదనుకున్న జనగామ జిల్లాను ఇచ్చారు.. రాదనుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చింది.. అద్భుతమైన సమీకృత కలెక్టరేట్ నిర్మించుకున్నాం.. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తా.. జనగామను అద్దంలా మారుస్తానని పల్లా హామీ ఇచ్చారు. ప్రజల సంపూర్ణ మద్దతు, ముఖ్యమంత్రి ఆశీస్సులు, వివిధ హోదాల్లో నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములైన పొన్నాల, ముత్తిరెడ్డి, బొడకుంటి సహకారంతో ఖచ్చితంగా జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందుతానన్న విశ్వాసం ఉందన్నారు. నాకు మాత్రం చాలా సంతోషం కలిగించిన విషయం ఏంటంటే మా ముత్తిరెడ్డి అన్న నిండు మనస్సుతో ఆశీర్వదించారని, మంత్రిగా జనగామకు సేవలందించిన పొన్నాల బలం తోడైందని, ఇక బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. జనగామకు పెద్ద పాలేరునై పనిచేస్తా అని చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ముందున్న ఈ ప్రాంతానికి ఏం కావాలో పెద్దసారు కేసీఆర్‌కు బాగా తెలుసన్నారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకం.. ఆయన పాలనపై ప్రజలకు విశ్వాసం ఉందని తెలిపారు. ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ తరహాలో జనగామ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

**కేసీఆర్ అంటే తెలంగాణ ఐకాన్..**
**– ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి..**

తెలంగాణ అంటేనే కేసీఆర్.. కేసీఆర్ అంటేనే తెలంగాణ అని జనగామ ఎమ్మెల్యే, టీఎస్ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఒకప్పుడు ఢిల్లీలో తెలంగాణ అంటే అదెక్కడుంటుంది అనే వాళ్లు.. కేసీఆర్ రాష్ట్రం సాధించిన తర్వాత పరిపాలన దక్షతతో దేశానికే తెలంగాణ ఐకాన్‌గా మారిందన్నారు. ఒకనాడు బువ్వకు నోచుకోని.. జ్వరం వస్తేనో.. జేజేమ్మకు పెడితేనో తెల్లటి మెతుకులు దొరికేవని, ఇప్పుడు భారతదేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. జనగామను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీ మంజూరు చేసి, నిండుగా నీళ్లు ఇచ్చిన ఫలితంగానే ఈ ప్రాంతం సస్యశ్యామలమైందన్నారు. నాటి జనగామ ఎట్లుండే.. నేటి జనగామ ఎట్లుందో ప్రజల కండ్ల ముందున్నదని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రజలను మోసం చేసేందుకే..**
**– స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

మన రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలను పక్కనున్న కర్ణాటకలో కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదని రైతుబంధు సమితి చైర్మన్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలు.. తెలంగాణలో అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అసలు మీ పాలనకు కేసీఆర్ పాలనకు పొంతన ఉందా? అని నిలదీశారు. ఉద్యమ సమయంలో ఊర్లు తిరిగిన సందర్భంలో రైతులకు దొంగరాత్రి కరెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. అది కూడా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి, లోవోల్టేజీ కరెంట్‌తో మోటార్లు కాలి రైతులు ఆగమయ్యారని చెప్పారు. కరువు.. దుర్భిక్షానికి ట్యాగ్‌లైన్ కాంగ్రెస్ పాలన అని ఎద్దేవా చేశారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ శ్రీ శనిగరం మల్లేష్ తండ్రి మల్లయ్య, నివాసం: అలియాబాద్, షామీర్‌పేట్ మండలం, ఆర్.ఆర్.జిల్లా వారు సిద్దిపేట్ జిల్లా, కుకునూర్‌పల్లి మండలం, లకుడారం గ్రామం వద్దగల సర్వే నం. 324/E/3, విస్తీర్ణం ఎ.0–36.5 గుంటల వ్యవసాయ భూమి, ఉత్తరం: రెగ్జిన్ ఇండస్ట్రీ, దక్షిణం: లంబ కిష్టయ్య వ్యవసాయ భూమి, తూర్పు: రోడ్ మరియు పడమర: ఎల్. నర్సింహారెడ్డి వ్యవసాయ భూమి హద్దులుగా గల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు 1) జి. విశ్వజిత్ తండ్రి శంకర్, 2) గుండ స్వాతి ప్రియదర్శిని భర్త గుండ శ్రీనాథ్, 3) సుష్మ నాయుడు, భర్త జి. శివనాథ్, అందరి నివాసం: శ్రీ లక్ష్మీనగర్ కాలనీ, ఓల్డ్ అల్వాల్, తిరుమలగిరి, బొల్లారం, హైదరాబాద్ వారితో 17 అక్టోబర్ 2023 తేదీగల అమ్మక ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు టోకెన్ అడ్వాన్స్ మరియు పాక్షిక అమ్మక ప్రతిఫలం చెల్లించారు. సదరు ఆస్తిపై ఏదైనా క్లెయిమ్, హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగిన ఏవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు (7) రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవలెను. లేనిచో నా క్లయింట్ అతనిపేరున రిజిస్టర్డ్ సేల్‌డీడ్ ఎగ్జిక్యూట్ చేయించుకొనుట ద్వారా వ్యవహారం పూర్తి చేస్తారు మరియు ఆ తరువాత తెలిపే ఏవేని అభ్యంతరాలు చెల్లుబాటు కావు మరియు రద్దయినట్లు భావించబడును.

**సం/– శ్రీ చింతల యాదయ్య**
**రెడ్డబోయిన అంజయ్య**
**చతరబోయిన రాజు,** అడ్వకేట్స్
ఇం.నం. 23–78/11, 15వ క్రాస్, RK నగర్, ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్.
98492 69006, 97018 14442

# జనగామకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి, నవంబర్ 7 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం కొమురవెల్లి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. జనగామకు తరలివెళ్లిన వారిలో ఎంపీపీ తలారి కీర్తనాకిషన్, జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బచ్చల సాయిమల్లు, కొమురవెల్లి సర్పంచ్ సార్ల లతాకిష్టయ్య, ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, పీఏసీస్ డైరెక్టర్లు బత్తిని నర్సింహులు, మెరుగు కృష్ణాగౌడ్, మల్లన్న మాజీ డైరక్టర్ ముత్యం నర్సింహులుగౌడ్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి కిష్టయ్య, సీనియర్ నాయకులు మెరుగు శ్రీనివాస్‌గౌడ్, బుడిగె గురువయ్యగౌడ్, బచ్చల శ్రీశైలం, ఎండీ అర్షద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.



గురువన్నపేట నుంచి జనగామకు తరలివెళ్తున్న నాయకులు

## సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

చేర్యాల, నవంబర్ 7 : హరీశ్ అన్న యువసైన్యం పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల గ్రామానికి చెందిన కోడికంటి మెహబూబ్‌బాషాను చేర్యాల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ సత్యనారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడించారు. ఈజీగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో బాషా యూట్యూబ్‌లో సైబర్ నేరాలు ఎలా గురవుతారో వీడియోను చూసి దాని ఆధారంగా మోసాలకు పాల్పడుతున్నాడు. ఫేస్‌బుక్‌లో హరీశ్ అన్న యువ సైన్యం వాట్సాప్ గ్రూపు లింక్ రాగా, దానిపై క్లిక్ చేసి ఆ వాట్సాప్ గ్రూపులో జాయిన్ అయ్యాడు. తర్వాత గ్రూపు అడ్మిన్‌ను తనకు అడ్మిన్ ఇవ్వాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తాడు. గ్రూప్ అడ్మిన్ ఇవ్వడంతో గతంలో అడ్మిన్‌గా ఉన్న వ్యక్తిని గ్రూపు నుంచి తొలిగించాడు. హరీశ్ అన్న యువ సైన్యం గ్రూపులో ఈరోజు ఆఫర్ రూ.2 వేలు పే చేయండి.. మీకు రూ.19,500 ఇస్తామని గ్రూపులో నిందితుడు మెసేజ్ పోస్టు చేశాడు. మెసేజ్‌కు స్పందించి పలువురు ఎందుకు ఇస్తున్నారని అడగడంతో హర్షసాయి ట్రస్ట్ నుంచి పేదవారికి సహాయం చేస్తున్నామని, మీరు రూ.2 వేలు పే చేస్తే 19,500 ఇస్తామని, కేవలం 20 మందికి మాత్రమే అవకాశం ఉందని తెలిపాడు. దీనిని గమనించిన రాంపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రూ.1500 పే చేశాడు. అనంతరం అతడికి ఎలాంటి రిప్లెయి రాకపోగా, గ్రూపు నుంచి తొలిగించారు. దీంతో పలువురి పేరిట రాజకీయ గ్రూపులు తయారు చేసి నిందితుడు భాషా వాటి ద్వారా అమాయకుల నుంచి డబ్బులు వసూళ్లు చేసి వారిని గ్రూపు నుంచి తొలిగిస్తూ వచ్చాడు. రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం చేర్యాల మండలం గుర్జకుంట క్రాస్ రోడ్డు వద్ద అనుమానితుడిగా ఉన్న మెహబూబ్ భాషాను అదుపులోకి తీసుకొని విచారిస్తే వివరాలు బయటపడ్డాయి. నిందితుడి నుంచి రూ.30 వేల నగదుతోపాటు అతడి ఖాతాలో ఉన్న రూ.20 వేలను హోల్డ్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకున్న సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిని హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ అభినందించారు.

### నేడు చేర్యాలలో 'పల్లా' ప్రచారం

చేర్యాల, నవంబర్ 7 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం చేర్యాల మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాల మున్సిపాలిటీలోని 1,3,5,11, 12 వార్డుల్లో పల్లా విస్తృత ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. చేర్యాలకు పల్లా వస్తునందున్న పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలిరావాలని కోరారు.

## సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలి



చేర్యాల : పెద్దరాజుపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, నవంబర్ 7 : ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలవాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం కోరారు. జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం మండలంలోని పెద్దరాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనె వెంకటేశ్, ఉపసర్పంచ గర్నెపల్లి రాము, కో–ఆర్డినేటర్ రమేశ్, యూత్ అధ్యక్షుడు బాలకిషన్, నాయకులు జితేందర్‌రెడ్డి, నర్సింహులు, యాదగిరి, ఎం.కిషన్, ఎల్లయ్య, సురేందర్, ఈర్షాద్, శ్రీకాంత్, పుప్పాల మహేందర్, కోతి దాసు, శనిగరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT : SIDDIPET**
**SUCCESSION O.P.No. 16 OF 2021**
**Between:**
Siddi Vijayalaxmi, W/o. Late Siddi Veeresham, Aged 65 years, Occ: House wife, R/o. H.No. 7-4-112, Charvadan street, Siddipet Town and District. ...Petitioner
AND
1. The Postmaster, Office of Head Post office at Siddipet Town and District.
2. To whom so ever it may concern. ...Respondents

To
To whom so ever it may concern.
**NOTICE**
Please take a notice that the above named petitioner filed the above case for succession certificate to withdraw the an amount deposited from respondent No. 1. If any person or persons are interest or claim to appearance before the Hon'ble Principal Senior Civil Judge at : Siddipet, on 14-11-2023 at 10.30 am in person or through counsel or Advocate, failing which the matter will be decided in your absence.
(By the order of Court)
Sd/- **THUMMANAPALLY SRINIVAS, THOTAPALLY RAJKUMAR**
Advocates
"Laxmi Nilayam", H.No. 11-2-146/1, Bharath Nagar, Siddipet-502 103 (T.S),
**Cell: 9440845081.**